
క్రైస్తవ మాసపత్రిక

# కృపా వాక్యము




జనవరి

2024

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. భక్తిహీనులైన క్రైస్తవుల జీవనవిధానము - కె.జి. కుమార్
2. మరియొక అవకాశము (మరియొక సంవత్సరము) - డి. శ్రీధరరావు
3. క్రైస్తవుడు మద్యపానము చేయవచ్చునా? - పి. చంద్రశేఖర్
4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 123 - కె. సంధ్యారాణి
5. ప్రసంగ వ్యాసము-మారుమనసు - కె.జి. కుమార్

## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా
ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 6309686167
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.com

# కృపావాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 27 జనవరి 2024 సంచిక 1


## భక్తిహీనులైన క్రైస్తవుల జీవన విధానము

### ప్రార్థన ఆశగా చేయుదురు ఆసింతురు. యాకో. 4:1-5, మత్త. 6:5

> మీలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛలనుండియే గదా? మీరాశించుచున్నారు గాని మీకు దొరకుటలేదు; నరహత్యచేయుదురు మత్సరపడుదురు గాని సంపాదించుకొనలేరు; పోట్లాడుదురు యుద్ధము చేయుదురు గాని దేవుని అడుగనందున మీ కేమియు దొరకదు. మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరకుటలేదు. వ్యభిచారిణులారా, యీ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును. ఆయన మనయందు నివసింపజేసిన ఆత్మ మత్సరపడునంతగా అపేక్షించునా అను లేఖనము చెప్పునది వ్యర్థమని అనుకొనుచున్నారా?

వీరు వాక్యము వినుటయందు ఆసక్తిని చూపరు, ఎందుకనగా వారు వాక్యమువలన జన్మించినవారు, లోబడినవారు కారు. "ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను" (యాకో. 1:18). భక్తిగలవారమని చెప్పుదురుగాని, దాని శక్తిని ఆశ్రయించరు (2 తిమో. 3:5). ఆదివారము ఆరాధన నియమము లేనివారు. గాలికి చెదరగొట్టు పొట్టువలే ఎటుబడితే అటు తిరుగులాడు చపలచిత్తులు (కీ. 1). సంఘములో

ఆధిపత్యమును ఆశింతురు, ముఖ్యముగా చందా సంచెను కోరుదురు. (ట్రెజరర్ పోస్ట్) దేవుని ధనముయొక్క పరిశుద్ధతను ఎరిగి దొంగిలింతురు. పాస్టరులో కమిటీలు వేసి సభ్యత్వ రుసుము వేలలో లక్షలలో కూడబెట్టి అపహరింతురు. వీరు ప్రార్ధన చేసినను దేవునివద్ద ఆశింతురు గాని దేవునికి ఇవ్వరు. వీరి దృష్టిలో సువార్తికుడు (పాస్టరు) ఒక పనికిమాలిన బెగ్గరు కాబట్టి క్రైస్తవ్యము వారికి ఒక జీవన విధానమే గాని భక్తి కాదు. దేవునికి లంచమిచ్చు బిలాములు, దొంగిలించున యూదా ఇస్కరయోతులు అందువలన హృదయ రహస్యము ఎరుగు దేవుడు వారిని భూమిపై వుండగానే భ్రష్టులుగా చేసి దుష్టునికి అప్పగించును.

## వేషధారణ. మత్త. 6:5

> మరియు మీరు ప్రార్థనచేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజమందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము; వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.

వేషధారణ అనునది ఒక నటుడియొక్క నటనా జీవితమును దాచుకోకుండా ప్రజలకు సందేశమును ఇస్తాడు. అందుకే వారు తమ పొట్టకూటి కొరకు, భోగలాలసల కొరకు ధనార్జన చేయుదురు గాన అది పాపమని క్రైస్తవులు బోధింతురు అందుకే వారిని వేషధారులు అందురు అనగా తమదికాని జీవితమును ఇతరులకు చూపుటకు రంగు పులుముకొందురు. బయటకు నల్లగా, అసహ్యముగా, బట్టతలతో నుండినను వానికి అన్ని హంగులు తగిలించి వాడిని బొమ్మను చేసి డైరక్టరు ఆడించును. అయితే క్రైస్తవ పాస్టర్లు రాత్రి జీవితము వేరు, పగటి జీవితము వేరు. పగలు తెల్లబట్టతో ఎంతో పరిశుద్ధులు, భక్తిగలవారుగా కన్పించుదురు రాత్రి రాగానే వ్యభిచారులు, త్రాగుబోతులు, మోసగాళ్ళు, బిరియాని, బీరులేని రాత్రివారికుండదు. ప్రజలు ఇచ్చిన ధనముతో మదించి ఆ ధనసంపాదనే వారికి ప్రధానము అందువలన వారు భ్రష్టులై మారుమనస్సు పొందకుండా వారి హృదయములను సాతానుకు అప్పగించియున్నారు. తిమోతికి పౌలు ఇలా వ్రాయుచున్నాడు "నిన్నును నీ బోధ వినుచున్నవారిని రక్షించుకొందువు" (1తి. 4:16). నేటి వేషధారులైన పాస్టర్సుకు ధనసంపాదన ముందు వారి రక్షణ గాని వానిని వినుచున్నవారి రక్షణగాని లెక్కలేదు. "నీవు పవిత్రుడవుగా

ఉండునట్లు చూచుకొనుము" (1 తిమో. 5:22). ఒకవేళ దేవుడు నీకు రక్షణను అమ్మినచో ఎంత ధనమును హెచ్చించికొనగల శక్తి నీకు, నాకు వున్నదా? గాని ఒక నీతిమంతుడు తన నీతితో కొనగలడు గదా! (1 కొరి. 5:11).

## ఇవ్వకనే ఆశింతురు

వారు దేవునికి ఇవ్వకనే అడుగుదురు అనగా వారి హృదయములు దేవునికివ్వరు (1 కొరి. 6:19-20) శరీరములను తీసుకొచ్చి సంఘములో కూర్చుండబెట్టుదురు, ఇవ్వక లేమికి పోవువారు గలరు ఇచ్చి అభివృద్ధి పొందువారు గలరని చదువుదురు గాని మందమతి వలన గ్రహించరు ఇచ్చి నన్ను శోధించిన యెడల ఆకాశవాకిళ్ళు తెరచి పట్టజాలనంత విస్తారముగా కుమ్మరించెదనని దేవుని వాగ్దానమును గేలి చేతురు. స్థానిక సంఘములో ఎంతోమంది ఉన్నతమైన ఉద్యోగులున్న సువార్తికుడ్ని ముష్టివానిగా చూతురు వారి లోభత్వము ఎంతో లాభమని, దీవెనయని ఆలోచింతురు దేవుని కృప వలన లక్షల జీతము పొందుచున్నను వంద 5వందల కన్నా మించరు ధర్మకార్యములుండవు ఎందుకనగా వారు దేవుని మనస్సు ఎరగనివారు. అమెరికాలో 12 నుండి 20 శాతము వారి రాబడి అంతటిలోను ఇచ్చుదురు అందువలన వారు, వారి దేశము ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా దేవుడు వారిని కనికరించుచున్నాడు. తిరుపతిలో చూచిన యెడల 4 నుండి 5 కోట్లు రోజువారి ఆదాయముగా వారు గణాంకములు చెప్పుచున్నవి. అయితే సువార్తికులు, పాస్టర్లు అధిక ధనమువలన ఎన్నో పాపకార్యములు చేయువారు గలరు. అందుకేనేమో ఇవ్వటానికి విశ్వాసులకు మనసు లేదు. ఒకని హృదయము శ్రేష్టమైనదైనచో వారు ఇచ్చునవి శ్రేష్టమైనదిగా నుండును. మక్కువతో ఇచ్చినది ప్రీతికరముగా నుండును "మరియు నా దేవుని మందిరముమీద నాకు కలిగియున్న మక్కువచేత నేను ఆ ప్రతిష్ఠితమైన మందిరము నిమిత్తము సంపాదించియుంచిన వస్తువులు గాక, నా స్వంతమైన బంగారమును వెండిని నా దేవుని మందిరము నిమిత్తము నేనిచ్చెదను" (1 దిన. 29:3).

## రాకనే రమ్మందు (యాకో. 4:8)

అనేకులు ఆదివారము దేవుని సన్నిధికి రారు వారు రాకపోయినను దేవుని దేవదూతలను వాటికి కావలిగా అడుగుదురు, అంతేకాదు వారి రాకపోకలలో ప్రభుని వారితో వుండమని కోరుదురు, వారి సమస్త కార్యములలో సహాయునిగా వుండమని

ప్రార్థింతురు.  అయితే వీరి ఆలోచనలో దేవుడు వారికి దాసుడని తలంచి, యూదులు విశ్రాంతి దినమును మీరినా వానిని యెహోవా క్షమించడని ధర్మశాస్త్రము చెప్పుచున్నది (నిర్గ. 20:8).  అయితే ప్రభు దినమును మీరినవారు తీర్పులో క్షమించబడుదురా? (హెబ్రీ 10:18-25).  ఒక క్రైస్తవునియొక్క నిర్దోషత్వమునుబట్టి దేవునితో సహవాసము లభించును "ప్రభువా ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును ఆ దినమందు అనేకులు నన్నుచూచి- ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు.  అప్పుడు- నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండని వారితో చెప్పుదును.  కాబట్టి యీ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు.  మరియు యీ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడు ఇసుకమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను, అప్పుడది కూలబడెను; దాని పాటు గొప్పదని చెప్పెను (మత్త 7:21-27).

## నీతిని నెరుగరు, వెంబడించరు

"నీతిమంతులు ఖర్జూరవృక్షమువలె మొవ్వువేయుదురు లెబానోనుమీది దేవదారు వృక్షమువలె వారు ఎదుగుదురు యెహోవా మందిరములో నాటబడినవారై వారు మన దేవుని ఆవరణములలో వర్థిల్లుదురు.  నాకు ఆశ్రయ దుర్గమైన యెహోవా యథార్థవంతుడనియు ఆయనయందు ఏ చెడుతనమును లేదనియు ప్రసిద్ధి చేయుటకై వారు ముసలితనమందు ఇంక చిగురు పెట్టుచుందురు సారము కలిగి పచ్చగా నుందురు" (కీ. 92:12-15).  దుష్టులు, వేషధారులు, నీతిబాహ్యులు అలానుండరు (కీ. 1:4-6).  వీరు ఏలాగు జీవింతురనగా (కీ. 14:4) దేవుని వాక్యమును చదువుదురుగాని దానిని వారి లాభము కొరకు ఆచరింతురు కాని వారు నిజముగా దేవుని ప్రేమించి కాదు తమ సొంత లాభము నిమిత్తము వత్తురు.

## దేవుని వాక్యమును ననుసరించనివారు

భక్తిహీనులు క్రైస్తవ విధానములు గాని దాని సాంప్రదాయములకు గాని విలువనివ్వరు, వివాహ విషయములలో అన్య, లేక కులాచారములను మెండుగా కనుపరతురు, సొంత కులస్తులనే వివాహమాడుదురు. కట్నకానుకలు, బంగారము, ఆస్తులు మార్పిడి ఆసింతురు. కోడండ్లపట్ల ప్రేమ చూపరు, కట్నం ఎక్కువగా ఇచ్చినచో అన్యులనైనా వివాహమునకు ఒప్పుకొందురు. దేవుని వాక్యమును నిత్యము నేర్చుకొనినను దానిని గ్రహించకుందురు. "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి, దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు, చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము. అందుకే దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలై యుందురు కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి. అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినై యుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు" (2 కొరి. 6:14-18). మత బోధకులుకూడ తమ కులస్తులను ఎన్నుకొందురు వారితోనే ఇష్టా గోష్టి జరుపుకొందురు ఇట్టివాటిని త్యజించినవారే నూతనసృష్టి. "ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది. దుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు. సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు. నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు. కనికరముగలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు. సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు. నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు" (మత్త 5:3-11).

# "మరియొక అవకాశము"

## (మరియొక సంవత్సరము)

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**పరిచయము:-** ప్రభువునందు ప్రియమైన "కృపావాక్యము" పాఠకులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు. దేవుని మహాకృపనుబట్టి గత సంవత్సరము అంతయు కాపాడి మరియొక సంవత్సరము మనకు అవకాశము ఇచ్చిన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాము.

దేవుడు మానవులకు అందరికి వారి జీవితంలో అనేక అవకాశములు ఇస్తుంటాడు, వాటిని సరిగ్గా ఉపయోగించుకునేవారు కొందరు ఉపయోగించుకోలేనివారు కొందరు. కావున గత సంవత్సరం వృధాగా అయిపోయినా మరియొక సంవత్సరము దేవుడు మనకు అనుగ్రహించినాడు కాబట్టి దీనిని మనము ఏలాగు ఉపయోగించుకుందాము? ఆత్మల సంపాదనకు, సంఘాభివృద్ధి కొరకు, జీవితములను సరిచేసుకొనుటకు మరియు సువార్త ప్రకటన కొరకు ఈ సంవత్సరమును ఉపయోగించుదాము. అలాంటి అవకాశము పొందిన సంఘటనలు బైబిలునందు కొన్నింటిని గమనింతుము.

**1. రాజైన హిజ్కియా (యెష. 38:1-8, 2 రాజు. 20:1-11):-** మనము గమనించి నట్లయితే దేవునియొద్ద నుండి వాక్కు ప్రవక్త ద్వారా హిజ్కియాకు తెలియజేయగా హిజ్కియా పశ్చాత్తాపపడి దేవుని సన్నిధిని ప్రార్థించగా దేవుడు అతనికి మరల 15 సం॥లు ఆయుష్షును ఇచ్చినట్లు చూడగలము. కాబట్టి దేవుడు హిజ్కియా రాజుకు "మరియొక అవకాశము ఇచ్చాడు" మరికొన్ని సం॥లు ఆయుష్షును ఇచ్చినట్లు చూడగలము (ఈ సందర్భమును పాఠకులు యింకా వివరముగా వివరించగలరు).

**2. నీనెవె ప్రజలకు, యోనాకు ఇవ్వబడిన మరియొక అవకాశము (యోనా 1-4 అధ్యా.లు):-** నీనెవె పట్టణమును నాశనము చేతునని దేవుడు ప్రవక్త ద్వారా తెలియ జేసెను. అయితే వారు ఉపవాసము దినము చాటించి దేవునియందు విశ్వాసముంచి అందరు ప్రార్థించగా దేవుడు వారి మనవి ఆలకించి చేయుదునని తాను మాట యిచ్చిన కీడు చేయక మానెను (యోనా 3:7-10). అలాగునే యోనా కూడా దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా వెళ్లినప్పుడు ఓడవారిచేత సముద్రములో

పడ(ద్రో)యబడినను దేవుడు మత్స్యము ద్వారా అతనిని కాపాడి తన చిత్తమును జరిగించెను కాబట్టి ఈ ఇరువురికి మహాదేవుడు గొప్ప అవకాశమును ఇచ్చెను మరల కొంతకాలము బ్రతుకనిచ్చెను. "మరియొక అవకాశము ఇచ్చెను"

**3. ద్రాక్షతోటలో అంజూరపు చెట్టొకటి నాటబడి యుండెను (లూకా 13:6-9):-** ఈ వాక్యభాగమును మనము గమనించినట్లయితే ఇది చాలా చిన్న భాగము గాని మిక్కిలి భావముగలది. ఒక మనుష్యుని ద్రాక్షతోటలో అంజూరపు చెట్టొకటి నాటబడి యుండెను. అతడు అనగా (యజమానుడు) దాని పండ్లు వెదకవచ్చినప్పుడు గనుక అతడు ఇదిగో "మూడేండ్ల నుండి" నేను ఈ అంజూరపు చెట్టుల పండ్లు వెదకవచ్చు చున్నాను గాని యేమియు దొరకలేదు. దీనిని నరికివేయుము, ఈ భూమియు ఏలా వ్యర్థమై పోవలెనని ద్రాక్షతోటమాలితో చెప్పెను. అయితే వారు అయ్యా నేను దాని చుట్టూ త్రవ్వి ఎరువు వేయుమట్టుకు ఈ సంవత్సరం కూడా ఉండనిమ్ము. అది ఫలించిన సరే, లేనియెడల నరికించివేయుమని అతనితో చెప్పెను. కావునా ఈ సందర్భము అంతయు గ్రహించినట్లయితే అంజూరపు చెట్టుకు యజమానుడు "మరియొక అవకాశము ఇచ్చాడు" అలాగునే దేవుడు నీకు, నాకు మనందరికి ఫలించు నిమిత్తము మనము వ్యర్థముగా ఉండకుండు నిమిత్తము "మరియొక అవకాశమును" దేవుడు మనకు ఇస్తున్నాడు.

**4. తప్పిపోయిన కుమారుడు (లూకా 15:11-32):-** తండ్రియొద్ద నుండి వేరైపోయి దూరదేశము పోయి దుర్వ్యాపారమువలన తన ఆస్తిని అంతయు ఖర్చు చేసెను తినుటకు ఆహారము లేకపోయెను. బుద్ధి వచ్చినప్పుడు వాడు తండ్రియొద్దకు రాగా తండ్రి వానికి "మరియొక అవకాశము ఇచ్చెను" మనకు కూడా అనేక పర్యాయములు దేవుడు అవకాశము ఇస్తున్నాడు మనము మరల ఆయన యొద్దకు వచ్చినప్పుడు మనలను ఆయన చేర్చుకొనుచున్నాడు.

**5. సీమోను పేతురుకు మరియొక అవకాశము ఇవ్వబడెను (యోహా. 18:17,25,27):-** ఈ వాక్యభాగములను మనము గమనించినట్లయితే యేసుక్రీస్తును నెరుగనని 3సార్లు పేతురు బొంకెను (అబద్ధమాడెను) ఆ విషయము క్రీస్తు ముందుగానే చెప్పెను. ఆ విషయమును పేతురు జ్ఞాపకము చేసుకొని ఎంతో పశ్చాత్తాపము చెందెను. అయిన యేసుక్రీస్తుప్రభువువారు పేతురుకు "మరియొక అవకాశము" ఇచ్చి సీమోను పేతురు

నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా అని అడిగెను (యోహా. 21:15-17). ఈలాగున ముమ్మారు అడిగెను అప్పుడు అయితే నా గొఱ్ఱెలను మేపుము అని ప్రభువు చెప్పెను. ప్రభువు పేతురుకు "మరియొక అవకాశము" ఇచ్చినట్లు చూచుచున్నాము.

**6. మారుమనస్సు పొందనివారికి దేవుడు "మరియొక అవకాశము" ఇస్తున్నాడు (రోమా 2:4, 11:22):-** అనేకులు ఎన్నిసార్లు సువార్త వినినను మారుమనస్సు పొందరు. అలాంటివారికొరకు మరియొక అవకాశమును దేవుడు ఇస్తున్నాడు. నీవు సువార్తను విని లోబడి మారుమనస్సు పొంది, పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందుము అప్పుడు నీవు, నీకు ఇయ్యబడిన అవకాశమును వినియోగించుకొనువాడవగుదువు (అపొ.కా. 2:38, మార్కు 16:15-16). కాబట్టి ఈ అవకాశమును నీవు ఎట్లు వినియోగించుకొంటావు? ఈ సంవత్సరము మరి ఎక్కువగా కూడ దేవుని కొరకు పనిచేయులాగున నిశ్చయించుకొనుము. అప్పుడు దేవుడు నిన్నుబట్టి సంతోషించును. కావున ఈ అవకాశమును వినియోగించుకొనువాడవగుదువు. అందరికి వందనములు.

## క్రైస్తవుడు మద్యపానము చేయవచ్చునా?

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

(గత సంచిక తరువాయి భాగం)

### 3. త్రాగుబోతులు దరిద్రులైపోతారు

మన భారతదేశం సాంకేతికపరంగా, వైద్యపరంగా అభివృద్ధి చెందుతూ ఉన్నను ఈనాడు పేదరికం భారతదేశాన్ని పట్టి పీడిస్తుంది. దీనికి తోడుగా మద్యపానం సామాన్య మానవుడి కాయకష్టాన్ని దోచుకొని కటిక దరిద్రుల్ని చేస్తుంది. కటిక దరిద్రుల్ని బికారులుగా, బుక్కా ఫకీర్లుగా మార్చేస్తుంది. ఏ మనిషి ఈ మద్యాన్ని తయారుచేసాడో ఆ మనిషిని పీల్చి పిప్పి చేస్తుంది.

మన రక్షకుడైన క్రీస్తుయొక్క రాకడ ఎప్పుడో ఎవరికి తెలియదు, కనుక ఆయన బిడ్డలమైన మనము పరిశుద్ధులుగా సిద్ధపడి యుండవలెను. "అయితే దుష్టుడైన యొక దాసుడు నా యజమానుడు ఆలస్యము చేయుచున్నాడని తన మనస్సులో

అనుకొని తన తోడిదాసులను కొట్ట మొదలుపెట్టి, త్రాగుబోతులతో తినుచు త్రాగుచునుంటె ఆ దాసుడు కనిపెట్టని దినములోను వాడనుకొనని గడియలోను వాని యజమానుడు వచ్చి వానిని నరికించి వేషధారులతో కూడ వానికి పాలు నియమించును. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు నుండును" (మత్త. 24:49-50). "మరియు మద్యముతో మత్తులై యుండకుడి దానిలో దుర్వ్యాపారము కలదు" (ఎఫె. 5:18) మనము పరలోక రాజ్యానికి వారసులం కావాలంటే "పోకిరీ చేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు చేయదగని విగ్రహపూజలు మొదలైన వాటియందు నడుచుకొనుచు అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించిన కాలమే చాలును" (1 పేతు. 4:3-5) సంఘపెద్దలు, పరిచారకులు, బోధకులు, త్రాగుబోతులుగా అసలు ఉండనే కూడదు (1 తిమో. 3:3,8, తీతు 1:7, గల. 5:19-21).

## 4. నిన్ను నీవే పరీక్షించుకో

ప్రియమైన పాఠకులారా ఈ సంవత్సరమంతా మిమ్ము కాపాడిన దేవదేవుడు మీ జీవితంలో మరొక నూతన సంవత్సరము అను దయా కిరీటమును ధరింపజేయ వలెనని నా అభిలాష. సంతోషము, బాధ, దుఃఖము, నాగరికత పేర్లతో త్రాగి అనాగరికులు కావద్దు సుమా! నిజమైన సంతోషము ఆయన శరీరమైన సంఘములో ఉంది. కనుక ఆయన కుమారులుగా కుమార్తెలుగా పరిశుద్ధ క్రైస్తవ జీవితాన్ని జీవిద్దాం. మొదటి శతాబ్దపు క్రైస్తవులను పోలి క్రిష్టమస్, ఈస్టర్, మట్ల ఆదివారం, బస్మ బుధవారం అను మానవకల్పిత పండుగలను ఆచరించకుండా ఉండెదము (గల. 4:10-11). ఈ పండుగలను ఆచరించు నామకార్థ క్రైస్తవులు చేసే christmas పండుగను గూర్చి ఒక పండితుడు ఇట్లు చెప్పెను. ఇంటిమీద స్టార్ (star) ఇంటిలో బార్ (bar) ఇంటి బయట వార్ (war). గనుక ఇట్టి పండుగలను మరియు మద్యపానమును నిషేధించి మన ప్రభువు రాజ్యవ్యాప్తికై పాటుపడదాము. ప్రియమిత్రమా నిన్ను నీవే పరీక్షించుకొని ఆయన రాకడకు సిద్ధపడు. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి. మీకు శుభములు కలుగును గాక! (రోమా 16:16).

(సమాప్తం)

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-123

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు తెలియజేయు చున్నాను. మరి ముఖ్యముగా మీ అందరికి నూతన సంవత్స శుభాకాంక్షలు ఈ కృపావాక్యము ద్వారా తెలియజేయుచున్నాను.

సంవత్సరము వెంబడి సంవత్సరము గతించిపోవుచున్నది గాని మన జీవితాలలో మార్పు రావుట లేదు. ఆ మహాదేవుడు మనపట్ల ఎంతో కృప గలిగియున్నాడు. లేకపోతే మనము ఈ క్రొత్త సంవత్సరమును చూడము.

ప్రియసోదరీ అందరము క్రొత్త సంవత్సరము వస్తుందనగానే ఎంతో హడావిడి చేసుకొని ఇంటికి లైటింగ్ పెట్టుకొని క్రొత్త బట్టలు కట్టుకొని పిండివంటలు చేసుకొని తినుటకే ఆరాటపడతాము కానీ నా దేవుడు నన్ను, నా కుటుంబాన్ని ఆరోగ్యముగా ఈ సంవత్సరమంతయు కాచినందుకు ఆయనకు నేను ఏమి ఇవ్వాలి అని ఎవ్వరము ఆలోచన చేయము. ఆయనకు కృతజ్ఞతలు చెల్లించము.

క్రీస్తుయేసునందు మీకు అనుగ్రహింపబడిన దేవుని కృపను చూచి, మీ విషయమై నా దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను (1 కొరి. 1:4).

ప్రియులారా ఇచ్చట అపొ॥ పౌలుగారు కొరింథి సంఘమును గూర్చి దేవునికి ఎల్లప్పుడు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు. మనము కూడా మన జీవితాలలో దేవునికి కృతజ్ఞతలు చెల్లించుట మరువరాదు. చాలామంది కృతజ్ఞత కూడిక అని చెప్పి అక్కడ దేవున్ని మహిమపరచకుండా వారిష్టమైనట్లు విందుభోజనాలు, ఆర్భాటాలు చేయుదురు. అవేవి దేవున్ని మహిమపరచలేవు.

మన జీవితాలలో కనీసం సంవత్సరానికి ఒక్కరినైనా మార్చగలుగుచున్నామా, సత్యవాక్కును ప్రకటించి వారిని ఆదివారము ఆరాధనకు తీసుకురాగలుచున్నామా అని ఆలోచన చేయాలి. అదే దేవుడు మనయందు సంతోషించేది. అప్పుడే ఆయనకు మనం నిజముగా కృతజ్ఞతలు చెల్లించేవారముగా వుంటాము.

అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిదిమంది నీతిమంతుల

విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సుపొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును (లూకా 15:7).

ప్రియులారా దేవుడు మారుమనస్సు పొందకుండగా అనేకులు నశిస్తున్నారు వారి నిమిత్తము ఆయన చింతిస్తున్నాడు. కనుక మనము లోకానికి వెలుగైయున్నాము, ఉప్పులయి యున్నాము అని చెప్పుకుంటాము కానీ నశిస్తున్నవారిపట్ల మనకు చింత వుండదు.

మతశాఖలవారు ప్రతి సంవత్సరము వాగ్ధానములు అని చెప్పి జనవరి 1వ తారీఖున బైబిలులోని దీవెనకరమైన వాక్యములను తీసి పంచిపెడతారు. అయితే ఈ పుచ్చుకొనేవారు ఒక్కొక్కరుగా లైనులో వెళ్లి వారి చేతికి వచ్చిన వాక్యమును తీసుకొని నాకు దేవుడు ఇంత మంచి వాగ్ధానము ఇచ్చాడు అని మురిసిపోతూ వుంటారు. ఇక వీరు బైబిలు చదువరు ఆ చేతిలో వాగ్ధానము పట్టుకొనే ఆ సంవత్సరమంతా అందరికి చూపిస్తూ బ్రతికేస్తూ వుంటారు.

క్రీస్తు సంఘస్తులముగా మనము బైబిలు చదువుతాము కానీ దానిని వెంబడిస్తున్నామా? అని ఆలోచన చేసుకోవాలి. గత సంవత్సరముకంటే కూడా ఈ సంవత్సరము ఇంకా నీతిగా బ్రతకాలి దేవునికి నమ్మకముగా ఇవ్వాలి ఆరాధన అస్సలు మానకూడదు అనే వాగ్ధానములను ప్రతి ఒక్కరము మన హృదయమందు చేసుకోవాలి. మనము ఏమి చేసినను దేవునికి కృతజ్ఞతలు చెల్లించుట మరువకూడదు.

తినువాడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు గనుక ప్రభువు కోసమే తినుచున్నాడు; తిననివాడు ప్రభువు కోసము తినుట మాని, దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు (రోమా 14:6).

ప్రియులారా మనము తినినను, తినకపోయినను కూడా దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలి. కారణమేమనగా నిజక్రైస్తవుడు ఏమి చేసినను దేవుని కొరకే చేస్తాడు కాబట్టి. మన మరణం ముందు వస్తుందో లేక ప్రభువు రాకడ ముందు వస్తుందో మనకు తెలియదు కాబట్టి మనము బుద్ధిగల కన్యకలవలే సిద్ధపడి యుండాలి.

ఈ నూతన సంవత్సరమంతయు మీ గృహాలను దేవుడు ఆయురారోగ్యములతో సంతోష సమాధానములతో నింపాలని ఆశిస్తూ ఈ నెల సంచికను ముగిస్తున్నాను.

# మారుమనసు

**మూలవాక్యము:**

కారని మీతో చెప్పుచున్నాను; మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును ఆలాగే నశింతురు (లూకా 13:3).

**ముఖ్యఉద్దేశ్యము:**

మారుమనస్సు అనునది క్రైస్తవ జీవిత ప్రారంభమునకు జరుగు ప్రక్రియ.

**ఉపోద్ఘాతము:**

1) మారుమనస్సు అనునది ఒక వ్యక్తియొక్క ఆధ్యాత్మిక జ్ఞానము నుండి కలుగును.

2) ఐహిక సుఖదుఖములవలన కలుగును.

3) సువార్త వినుటవలన కలుగును.

4) మారుమనస్సు అనగా మనసు మార్చుకోవటము కాదు. జీవితము కూడా మార్చుకొనవలెను.

5) మారుమనస్సును గూర్చి ఆరు ముఖ్యమైన విధానములు

ఎ) ఒప్పుకొనుట

బి) నీ అపరాధములను అంగీకరించుట

సి) పశ్చాత్తాపపడుట

డి) మార్పును ప్రవేశపెట్టుట

ఇ) దేవునిని క్షమించమని అడుగుట

ఎఫ్) మరల తిరిగి పాపము చేయకుండా ఉండుట

6) ఒకని జీవితములో మొట్టమొదటిగా కలుగునది మారుమనసా? విశ్వాసమా?

ఎ) మారుమనస్సు రెండవది ఇది క్రైస్తవుని రక్షణకు చాలా ముఖ్యమైనది

బి) దేవునియందు విశ్వాసము కలిగినపుడే మారుమనస్సు కలుగును.

సి) దేవుని వాక్యమును శ్రద్ధగా వినుటవలన విశ్వాసము కలుగును. రోమా10:17

**చర్చనీయాంశము:**

I. ఈ మారుమనస్సును దయచేయువాడు

1) దేవుడు. అపో.కా. 11:18

2) క్రీస్తుప్రభువు. అపో.కా. 5:31

3) ఆత్మ. జెక. 12:10

II. మారుమనస్సు పొందుటకు కారణములు

1) దేవుని దీర్ఘశాంతము. 2 పేతు. 3:9

2) దేవుని మంచితనము. రోమా 2:4

3) పాపభారము. అపో.కా. 2:37-28, మత్త. 11:29-30

III. మారుమనస్సు వలన కలుగు లాభములు

1) జీవార్థమైనది. అపో.కా. 11:8, 15:9, 26:18

2) పాపక్షమాపణము. మార్కు 1:4, అపో.కా. 2:38

3) నూతనాత్మ పొందుదురు. యెహె. 18:31

4) నూతన హృదయమును పొందుదురు. యెహె. 18:31

5) నూతన సృష్టిగా చేయబడుదురు. ఎఫె. 2:5, 1 తిమో. 3:5, ఎఫె. 4:22-24

6) ఆనందము కలుగును. లూకా 15:7,8

IV. మారుమనస్సుకు గురుతులు.

1) మంచి ఫలములు ఫలించుట

2) తిరిగి ఇచ్చుట, యథాస్థితిని నిలువబెట్టుకొనుట. లూకా 19:8

3) దేవుని చిత్తానుసారమైన మారుమనస్సు. 2 కొరి. 7:9-10

**ముగింపు:**

1) మానవుని విమోచనా సంకల్పములో మారుమనస్సు అనునది చాలా ముఖ్యమైన పాత్రను పోషించుచున్నది.

2) ఒక క్రైస్తవుడు పరిపూర్ణమైన మారుమనస్సు లేనిదే దేవునిని ఆరాధించలేడు.

3) ఒక క్రైస్తవుడు పరిపూర్ణమైన మారుమనస్సు లేనిదే పరలోకము చేరలేడు.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

# అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ **(D.Th.)** లేదా 2 సం॥ **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ **(D.Th.)** లేదా 3 సం॥ **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్ (పురుషులకు మాత్రమే)**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.500

## అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును

క్రీస్తు బలియైతము

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

ఫోన్: 0884-2342125, సెల్: 9849031095

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.com

# బైబిల్‌నందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్)

**మీ ఇంటివద్ద నుండి బి.టిహెచ్. డిగ్రీ పొందవచ్చును**

**కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం**

**గమనిక:**

ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్మును జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము.

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**
RTGS Code: SIBL0000126
అకౌంట్ నెం. 0126053000006977

మీ అడ్రస్‌తోపాటు బ్యాంక్ అమౌంట్ స్క్రీన్ షాట్, ఫోన్ నెంబర్ ఈ నెంబర్‌కు పంపించండి. **9849031095**